# ◀ కొ త్త ర చ యి త లు

## లవ్ స్టోరి

## పిరికిప్రేమ

**ఇంకొద్ది సేపట్లో హేమను చూడబోతున్నానన్న ఊహచాలా ఆనందంగా వుంది. నేను ప్రేమించిన హేమను చూడబోతున్నానన్న ఆలోచన మనస్సుకెంతో హాయి గొలుపుతున్నది.**

పక్కనున్న మిత్రుడు రెడ్డి ఏవో కబుర్లు చెబుతుంటే యాంత్రికంగా 'ఊ' కొడుతున్నాను కాని నా మనస్సంతా హేమ చుట్టూ తిరుగుతోంది. నేను ప్రేమించిన హేమ- అవును మరి – నేను ప్రేమించాను కాని, ఆమె నన్ను ప్రేమించిందో లేదో తెలియదు. చూపులతో, కొన్ని చర్యల ద్వారా నా ప్రేమను తెలియజేసాను. మరి నా భావాలు గ్రహించిందో, లేదో తెలియదు. గ్రహించినా ఇష్టం లేక ఏ భావాన్నీ వ్యక్తపరచలేదేమో! పెదవి విప్పి నా ప్రేమను వ్యక్తం చేయాలనుకున్నాను. కాని వ్యక్తపరచలేకపోయాను.

సెకండియర్ డిగ్రీ మొదట్లో మొదటిసారిగా హేమను చూశాను. మొదటి చూపులోనే ఆమె ఆకర్షణ నుంచి తప్పుకోలేకపోయాను. అప్పట్నించి ఎన్నో ఆలోచనలు, ఎన్నో భావాలు, మధుర ఊహలు...ఎప్పుడూ చిరునవ్వుల వెన్నెలలు వెదజల్లే చంద్రబింబం వంటి ఆమె మోము చూస్తూ గడిపేయాలని, చిలిపి కళ్ళలో కళ్ళు కలిపి కథలు వినాలని, తేనెలొలుకు పెదవులను ముద్దాడాలని ఎన్నో చిలిపి కోరికలు! ప్రతి రోజూ హేమను చూడాలని ఎంత తాపత్రయపడే వాడినో! చూడని రోజు ఏదో తీరని లోటుగా వుండేది. కాలేజీకి తన మిత్ర బృందంతో వెళ్ళే హేమ వెనుకనే మిత్రులతో కలిసి బయలుదేరేవాడిని. పూర్తి ఎరుపు రంగు డ్రెస్ వేసుకొని కాలేజీకి వెళుతుంటే ముద్దు లొలికే ముద్ద మందారం నడిచి వెళుతున్నట్టుండేది. అప్పటి నుంచి **F.R. (Full Red)** అని 'కోడ్'లో పిలుచుకునేవాడిని. అన్ని డ్రెస్‌లలో కెల్లా **F.R.**లో చాలా అందంగా వుండేది. "గురూ ఇవాళ **F.R.** నీకు పండగేగా" అని ఆట పట్టించే వారు మిత్రులు.

ప్రేమ ఉద్దీపన అయినప్పుడు నా ప్రతిస్పందన కవిత. సెకండియరంతా పిచ్చిపిచ్చిగా ఎన్నోకవితలు వ్రాసుకుంటూ ఎక్కడ పడితే అక్కడ 'హేమ' 'హేమ' అని వ్రాసుకుంటూ గడిపేసాను. ఫైనలియర్ చివర్లో ధైర్యం చేసి నా ప్రేమను తెలియచేద్దామని నిశ్చయించుకున్నాను. కాని నాకే కాక, మా క్లాసు మొత్తానికి అభిమాన పాత్రుడైన 'రవి' "పిచ్చి పిచ్చి ఆలోచనలు పెట్టుకోకుండా పరీక్షలకి చదువు, తరువాత ఒక వారం వుండి తేల్చుకో" అని సలహా ఇవ్వటంతో అప్పటికి ఆ ఆలోచన విరమించుకొన్నాను. పరీక్షలయేసరికి హేమ వాళ్ళ బంధువులింటికి వెళ్ళింది. వారం రోజులు ఎదురు చూసినా తిరిగి రాలేదు. ఇక చేసేది లేక రూము ఖాళీ చేసి ఇంటికి వచ్చేశాను. డిగ్రీ తరువాత **B.Ed.** చేశాను. తిరిగి **B.Ed.** పరీక్షలు వ్రాసి గణపవరం బయలుదేరాను— ఇప్పుడు నా ప్రేమను వ్యక్తపరచటానికి కాదు, ఆమె కిష్టమయినా వివాహం చేసుకొనే పరిస్థితులలో లేదు. కారణం ఆమె వివాహిత. అయినా నాకు ఆమె ఫోటో కావాలి. అందుకే నా ప్రేమను వ్యక్తపరచి, ఫోటో అడుగుదామనుకుంటున్నాను, ఏమనుకున్నా సరే! 'చదువుకున్నావు ఆ మాత్రం సంస్కారం లేదా, పెళ్ళయి ఒకరి భార్యగా జీవితం గడుపుతుంటే ఇప్పుడు ఫోటో అడుగుతావా? సిగ్గులేదు!' అనుకున్నాసరే. ఇవ్వదనే అనుకుంటున్నాను. అయినా మనసు మూలల్లో ఎక్కడో ఆశ. మాట్లాడే ధైర్యం రాదని, మాటలలో తడబడతానేమోనని ముందే భావించుకొని, మాట్లాడాలనుకున్న విషయాన్ని ఉత్తర రూపంలో పొందుపరచాను. వ్రాసుకున్న విషయాన్ని ఒక్కసారి చదవాలనిపించింది. కాగితం మడత విప్పాను. చూపులు అక్షరాల వెంట కదిలాయి.

ప్రియమైన,

హేమకి అని వ్రాయాలని వున్నా వ్రాయలేక "హేమ గార్కి" అనే సంబోధిస్తున్నాను. తొలి చూపులోనే మిమ్మల్ని ప్రేమించాను. ప్రతి రోజూ మిమ్మల్ని చూడాలని ఎంత ఆరాటపడేవాడినో, చూడని రోజు ఏదో పోగొట్టుకున్నట్టు ఫీలయ్యేవాడిని. చూపుల ద్వారా ఎన్నో సందేశాలు పంపాను. కాని అర్థం చేసుకున్నారో, లేదో తెలియదు. అర్థం చేసుకొని మీ సమాధానాన్ని ఏదో ఒక విధంగా తెలియ చేస్తారనుకున్నాను. నా కిష్టమయిన **F.R. (Full Red)** డ్రస్ వేసుకున్న రోజు ఎంత ఆనంద పడే వాడినో, కాలేజీ నుంచి మీ వెనకే నడుస్తూ, మీ కాలి అందెల సవ్వడిలో, నా ఎద సవ్వడి వింటూ రూముకి చేరుకొని, ఆశించిన ఫలితం రాక నిట్టూర్చిన రోజులెన్నో. నూతన సంవత్సరం నాడు శుభాకాంక్షలు తెలియచేసినపుడు, మీరు కూడా శుభాకాంక్షలు తెలియచేస్తారని ఎంత ఆశించానో...కాని ఏమీ లేకుండానే వెళ్ళిపోతున్న మిమ్మల్ని చూస్తూ ఆ రోజు నేననుభవించిన మానసిక క్షోభ చెప్పనలవి కానిది. కాని సంవత్సరం న్నర తరువాత, అందునా మీ పెళ్ళి అయినాక, ఈ నా ప్రేమను తెలియపరచటానికి కారణం, మీ ఆలోచనలు నన్ను వీడలేదు. అవి వీడడం కష్టం కూడా! ఇప్పటికి కూడా ప్రతిరోజూ మిమ్మల్ని చూడాలని తహ తహ. దీనిని ప్రేమ అనండి- అనండి-ఆకర్షణ అనండి. మీ ఇష్టం. అందుకే నాకు మీ ఫోటో కావాలి. మీ చిరునవ్వుల మోము చూస్తుంటే ఏదో తెలియని ఉత్తేజం నాలో కలుగుతుంది. ఏ పనినైనా సాధించగలనన్న ఆత్మ విశ్వాసం నాలో కలుగు తుంది. నా ప్రేమను, బాధను, కోరికను అర్థం చేసుకొని కరుణిస్తారని ఆశిస్తున్నాను. బహుశా ప్రేమికురాలికి పెళ్ళయిన తరువాత తన ప్రేమను వ్యక్తపరచి, ఫోటో అడిగే ప్రేమికుడిని మొదటగా నేనే అయి వుంటాను. ఏది ఏమయినా నా కోరిక తీరుస్తారని ఆశిస్తూ

నీ
కుమార్
(అని వ్రాయాలని వున్నా వ్రాయలేని)
కుమార్

ఉత్తరం చదవటం పూర్తి చేసి మడిచి జేబులో పెట్టుకున్నాను. ఇంతలో గణపవరం వచ్చింది. ఊరిని, ఫ్రెండ్స్‌ని గుర్తుకు తెచ్చుకుంటూ బస్సు దిగాను. మిత్రుడు రెడ్డితో కలిసి ఫ్రెండ్స్ రూముకెళ్ళాను. ఫ్రెండ్ రూము కెళ్ళే దార్లోనే, దగ్గరలోనే

రచయిత చిరునామా:

**M.** విజయకుమార్
**S/o. M.B.K.** మూర్తి
**P.H.C.** పణిదం
సత్తెనపల్లి (మండలం)
గుంటూరు జిల్లా

హేమ వాళ్ళ ఇల్లు. కవబడుతుందేమోనవి ఆశగా వెతికాయి నా కళ్ళు. లాభం లేదు. ఒకరోజువిరీక్షణ తరువాత అదృష్టం కొర్దీ, ఒంటరిగా ఇంటి దగ్గర వున్న నీళ్ళ పంపు దగ్గర కవబడింది. మాట్లాడాలను కున్నాను. మాట పెగలలేదు. విశ్చలంగా నా వైపు చూస్తూ విలబడింది. ఎన్నాళ్ళ వించో చదవాలను కొని, చదవలేని భావాలు ఆ కళ్ళల్లో ఎంత ప్రయ త్నిస్తున్నా మాట వెలువడ లేదు. నా ఊహ విజమయింది. ఎన్నో చెప్పాలనుకున్నాను. కాని ఏమీ చెప్పలేకపోతున్నాను. కొంచెం ధైర్యం తెచ్చుకొని అంతకు ముందే సిద్దం చేసుకున్న ఉత్తరం తీసి ఆమె చేతిలో పెట్టి "ఇది చదవండి, చదివి మీ అభి ప్రాయం తెలియజేయండి. దయచేసి ఒక్కసారి చదవండి, చింపవద్దు" అవి చిన్న పిల్లాడు పాఠం అప్పచెప్పినట్టు అప్ప చెప్పేసి గబ గబ రూము వైపు కదిలాను.

తెల్లవారింది. సమయం 10 గం. 30 ని.లు. ఫ్రెండ్స్ కాలేజీకి వెళ్ళారు. రెడ్డి తనకు తెలిసిన ఫ్రెండ్ రూము కెళ్ళాడు. హేమ రూము ఓనరు వాళ్ళ ఇంటికి వచ్చింది. వాళ్ళతో మాట్లాడుతూ కూర్చుంది. ఎడతెగని సస్పెన్స్, సమాధానం కోసం నా తహ తహ. ఇంతలో రూము దగ్గర కొచ్చిన ఓనరు వాళ్ళ బాబును తీసుకువెళ్ళటానికి గబ గబా వచ్చి చేతిలో వున్న కవరుని నా దగ్గర పడేసి బాబును తీసుకొని వెళ్ళిపోయింది. కవరు మీద "నీ మీద



నమ్మకంతోనే తీరుస్తున్న నీ కోరిక" అని వ్రాయ బడివున్నది ఆ కవరులో ఆమె ఫోటో- నా దేవ త నా కోరిక తీర్చింది. నా కిష్టమయిన F.R. లో! దాని వెనుక ఇలా వ్రాసి వుంది.

"కొంచెం కూడా చొరవ, ధైర్యం చేయని వాడు మన కిష్టమయినవి మనం కోల్పోవలసి వస్తుంది"

నీ
కావాలనుకున్నా కాలేని
హేమ